# నీ దేవుడు! నాకూ దేవుడే!

డాక్టర్. ఎమ్. సుగుణారావు




**త**నిప్పుడు దేనికోసం వెతుకుతున్నాడు? తను అన్వేషించేది ఎవరికోసమో తెలిస్తే తనను ఏమనుకుంటారు? పిచ్చి వాడిగా జమకడతారా?!

సూర్యంలో పరిపరి విధాల ఆలోచనలు. అంతవరకూ స్థబ్దుగా వున్న నగరం కర్ఫ్యూ సడలించడంతో చైతన్యవంతమయింది. సాయం సంధ్య పల్చగా విస్తరిస్తున్న చీకటి నీడలు.

చలి శరీరాన్ని వణికిస్తుంటే జేబుల్లో రెండు చేతులూ పెట్టుకొని నడుస్తున్నాడు సూర్యం.

'జీతం రాగానే స్వెట్టరు కొనుక్కోవాలి. కాదు, కాదు నాన్నకు చెప్పులు కొనాలి అనుకున్నాడు.

తండ్రి గుర్తుకు రాగానే సూర్యం కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

'టీచరుగా పదవి చాలించే నాటికి తన ముందున్న ముగ్గురు అక్కల పెళ్ళిళ్ళు చేశాడు. తనను బియ్యే వరకూ చదివించాడు.'

'రెండేళ్ళ క్రితమే తను నిరుద్యోగి అవతారం ఎత్తాడు. పేపర్లలో ఉద్యోగాల ప్రకటనలు చూస్తూ కనబడిన ఉద్యోగానికి దరఖాస్తు వేస్తున్నా ఫలితం లేదు. ధైర్యం చెప్పి తనను నగరానికి పంపించాడు నాన్న.

చాలా ప్రయత్నాల తర్వాత ఒక పేరు మోసిన రాజకీయ పత్రికలో విలేఖరిగా ఉద్యోగం వచ్చింది.

కాలేజీ రోజుల్లో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న అనుభవం ఇపుడు ఉపాధి కల్పించింది అనుకున్నాడు సూర్యం.

తను పనిచేసే పత్రికా సంపాదకుడు తనను గదిలోకి పిలిచి చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి

సూర్యానికి.

"బాబూ నేను పనిచేసే వాడికే డబ్బులిస్తాను. నీ ఉద్యోగం నిలబడాలంటే ముందుగా నీ పనితనం గురించి నాకు తెలియాలి. అందుకే ముఖ్యంగా నీకు మూడు పరీక్షలు. వాటిలో నెగ్గితేనే నీ ఉద్యోగం పర్మినెంటవుతుంది" అన్నాడు.

ఆ విషయం గుర్తుకొచ్చింది సూర్యానికి.

'ఔను ఆయన పెట్టిన రెండు పరీక్షల్లో తను నెగ్గాడు. మొదటిది నగరంలో డ్రెయినేజ్‌లో చేతులు పెట్టి ఆశగా ఏదైనా దొరుకుతుందని వెతికే వాళ్ళ గురించి, రెండో పరీక్ష బస్టాండులో అడుక్కునే పిచ్చమ్మాయిని గురించిన వ్యాసం, ఆ రెండు వ్యాస పరీక్షల తర్వాత ఇప్పుడు మూడో పరీక్ష, అది కొంత జటిలమయింది కానీ కష్టం లేదు.'

ఆ పత్రికలో వార్తా కథనాలు అనే శీర్షిక, దానిపేరు "దిక్కులేని శవం కథ."

'ఈ మధ్య కాలంలో ఈ నగరంలో ఇవి మరీ ఎక్కువయ్యాయి. ముఠాకక్షలు, ఫేక్షన్ తగాదాలు, మరీ అమానుషంగా కుప్ప తొట్టెల్లో పారేస్తున్న పసి కందుల శవాలు, మత కల్లోలాల్లో చనిపోతున్న దిక్కులేని వారి శవాలు ఇలా వార్తా కథనాలకు సరిపోయేట్టు ఎక్కడో, అక్కడో దిక్కులేని శవాలు ప్రత్యక్షమవుతున్నాయి. ఆ శవాల పుట్టు పూర్వోత్తరాలు వెలికి తీసి వ్యాసంగా రాసి తమ పత్రికలో ప్రచురణకు ఇచ్చెయ్యాలి, అంతకు ముందు శవాల కథలకు బాగా స్పందన లభించింది. పోలీస్ డిపార్ట్‌మెంట్ బాగా సహకరిస్తోంది. శవాలకు చెందిన వారికి సమాచారం ఇవ్వడం ద్వారా వారికి కొంతలో కొంత ఓదార్పు. ఈ శీర్షికలో పత్రిక సేవాభావం గురించి అందరికీ తెలియడంతో సర్క్యులేషన్ పెరగడం జరిగింది.

అయితే చిక్కేమిటంటే తనలా క్రొత్తగా విలేఖరి అయ్యే వారికి ఈ శీర్షిక నిర్వహించమని పురమాయించడం, ఏమిటో.... నిట్టూర్చాడు సూర్యం.

ఆలోచిస్తూ నడుస్తున్నాడు. ఇదే ఆఖరు పరీక్ష దీంట్లో తను గెలుపొందాలి. గెలవాలంటే తనకో శవం కావాలి, శవం దొరికితే ఉద్యోగం నిలుస్తుంది. ఉద్యోగం నిలవడంతో పాటూ పత్రికాఫీసు వారిచ్చే పారితోషికం "పోలీస్ స్టేషనులోనూ, ప్రభుత్వాసుపత్రి మార్చురీలోనూ వాకబుచెయ్యి, విలేఖరివని చెపితే ఎవరూ అడ్డు చెప్పరు." ఎడిటర్‌గారి మాటలు గుర్తొచ్చి కడుపులో తిప్పినట్టయింది సూర్యానికి.

దిక్కులేని శవం కోసం తను వెదికి ఒక న్యూస్ స్టోరీ రాస్తే తనకు నాలుగు డబ్బులొస్తాయి, శవాల మీద డబ్బులు ఏరుకోవడమంటే ఇదే కాబోలు.... అంత నిర్లిప్తత లోనూ నవ్వొచ్చింది సూర్యానికి.

నడుస్తున్న సూర్యానికి మళ్ళీ తండ్రి గుర్తుకొచ్చాడు. సిటీకి రావడానికి చార్జీలు లేకపోతే తండ్రి తన గడియారం అమ్మి ఇచ్చాడు. చెట్టంత ఎదిగిన కొడుకునుంచుకొని ఆయనకు ఈ వయసులో ఎంత కష్టం....? తండ్రి గుర్తుకొస్తుంటే అతడిలో దుఃఖం అధికం అవుతోంది... రిటైరయినా ఇంకా కిరాణా కొట్లో పద్దులు రాస్తున్నాడు. 'నాన్నా నీ ఋణం తీర్చుకునేదెలా?' మూగగా రోదించింది సూర్యం మనసు.

ఇంతలో ఏదో చప్పుడు.... ఎవరో వెనక నించి తరుముకొస్తున్న శబ్దం. భయం కలిగింది సూర్యానికి రెండు రోజుల క్రితం వరకూ నగరంలో కర్ఫ్యూ..... ఆ రోజే కర్ఫ్యూ సడలించారు.... వాతావరణం ప్రశాంతంగా మారిందనుకుంటే మళ్ళీ ఏమిటిది?!

తల తిప్పి చూశాడు సూర్యం. గుంపుగా వస్తున్నారు. చంపు.... మారో.... తన్నండి కొడుకుల్ని.... రోడ్డు మీద దుమ్మురేగింది. శక్తి కొద్దీ పరిగెత్తాడు. ఆ రోడ్డు దాటి అలా పరిగెడుతూనే వున్నాడు. తల మళ్ళీ వెనక్కి తిప్పడానికి భయం వేసింది. అలా పరిగెడుతూనే ఒక గల్లీలోకి ప్రవేశించాడు. అంతా నిర్మానుష్యం. అదో మురికివాడల కాలనీ. అన్నీ చిన్న చిన్న గదుల్లాంటి ఇళ్ళు. మళ్ళీ ఎవరో తరుముతున్న శబ్దం. ఎదురుగా ఒక గుడిసె.... చిన్న తడిక లాంటి తలుపు.... ఆలోచించే వ్యవధి లేకుండా తడిక తీసి లోపలికి ప్రవేశించాడు. లోపల అంతా చీకటి. సూర్యం ఊపిరి పీలుస్తున్న చప్పుడు తప్ప అంతా నిశ్శబ్దం.

ఆ చీకటి గదిలో పదినిమిషాలు అలానే నించుకుని ఊపిరి బిగబట్టి వచ్చెయ్యబోయిన సూర్యానికి "కౌన్ హై" అనే కేక వినబడడంతో పై ప్రాణాలు పైనే పోయాయి. శవాల వేటలో తనే శవంగా మారడు కదా, అనే భయం కలిగింది సూర్యానికి. సమాధానం చెప్పకుండా అలాగే నించున్నాడు. ఇంతలో ఆ గుడిసెలో వెలుగు ఆవరించుకుంది. ఆ వెలుగులో చూశాడు ఆ వ్యక్తిని. డభయ్యేళ్ళుపైనే వుంటాయి. తెల్లటి జుట్టు, గెడ్డం బారుగా సాగింది. నెత్తి మీద చిన్న టోపీ. బాగా మాసిన లాల్చీ, పైజామా. ఆ వ్యక్తి కళ్ళు విప్పార్చుకొని దీక్షగా చూశాడు తాను వెలిగించిన దీపంతో సూర్యం వైపు.

సూర్యానికి భయం ఎక్కువైంది. అతడి పెదాల వణుకు ముఖంలో ఆందోళన గమనించి - "భయపడకు బాబూ, డరామత్, ఈ రోజు ఇక్కణ్ణే వుండు, బైట లొల్లి జరుగుతోంది, గొడవలు మళ్ళీషురూ అయినయ్ నీకే ఫికర్ లేదు." కూర్చో అంటూ చాప పరిచాడు.

అప్పటికి సూర్యానికి భయం తగ్గింది. స్థిమితంగా కూర్చుని ఆ గదిని పరిశీలించాడు. వంద చదరపు అడుగులు వైశాల్యం వున్న ఆ చిన్న గుడిసెలో ముసలాయన ఒక్కడే వుంటున్నట్టున్నాడు. కిరసనాయిలు స్టవ్వు, కొన్ని గిన్నెలు, ఏవో మందు సీసాలు పాత బట్టలు..... 'ఏమిటో ఈ వంటరి జీవితం ఈ వయసులో ఈ మనిషికి....' అనుకున్నాడు.

"ఏం పనిచేస్తున్నావ్?" అడిగాడాయన.

చెప్పాడు సూర్యం ఆలోచనల్లోంచి బైటకొచ్చి.

"నేను అత్తరు సీసాలు అమ్ముతా, ఏదో అట్లా గడిచిపోతోంది, ఈ గుడిసె ఖాళీ చెయ్యమంటాడు శేట్, వానిది కాదు, మా లాంటి వాళ్ళే వుంటారు, నేను నా భార్య పాతికేళ్ళ క్రిందట వచ్చినం పంజాబ్ నించి.... నా భార్యపోయింది. కొడుకుని హిందూ - ముస్లిం గొడవల్లో చంపేశారు."

## ముద్దులు

కోనేటి చిటి తరగ
చందు బంతిని కదుప
తందరించిన తళుకు
తరవాయి ముద్దు

కుహుకుహూయని కూయు
కోయిలను విన్నంత
కూతలకు ప్రతిగాను
కూసి కొనుటే ముద్దు

వికసించి వాసించు
విరులకై పరువెత్తి
త్రుంచి వేణులలోన
తురుముకొనుటే ముద్దు

అబ్జంబులను భ్రాంతి
ఆననంబుల మూగు
తులువ తేంట్లనుకొసరి
తోలుకొనుటే ముద్దు

చిగురు పెదవుల మీద
చిలిపి తేనెల చార
రుచులు మరిగిన రసన
వ్యసనాలకే ముద్దు

- సాంధ్యశ్రీ

కొడుకు చనిపోయిన విషయం మామూలుగా చెప్పినా ఎందుకో దిగులేసింది సూర్యానికి. ఆలోచిస్తూ వుండిపోయాడు.

'బేటా ఈ రోజు నీకు ఖానా నేనే పట్టుకొస్తా, జరగుడిసెలోనే పండుకో, బైటకెళ్ళి రొట్టె పట్టుకొస్తా.... అన్నాడాయన.


ఆ ముసలాయన మాటలతో మరింత బాధపడ్డాడు. 'క్షణం క్రితం ఆయన్ని చూసి భయపడ్డాడు, ఇప్పుడు తన ఆకలి తీర్చబోతున్నాడు.' అనుకొని "ఇదిగో పెద్దాయనా పైసలు తీసుకెళ్ళు" అంటూ జేబులోంచి తీసి ఇవ్వబోయాడు. ఆయన వద్దంటూనే ముందుకు కదిలాడు. పావు గంట తర్వాత ఆ ముసలాయన బ్రెడ్, పాలపాకెట్టుతో వచ్చాడు. వచ్చిన వెంటనే సామాను పక్కన పెట్టి స్టవ్ వెలిగించి పొయ్యి మీద పాలు కాయడం ప్రారంభించి, తను మోకాలు మీద కూర్చున్నాడు.

సూర్యం దీక్షగా చూశాడు.

ఆయన మూడుసార్లు వంగి కళ్ళు మూసుకున్నాడు. నమాజు చేస్తున్నాడని గ్రహించి మౌనంగా వుండిపోయాడు సూర్యం. తను చేసే సంధ్యావందనానికి దానికి తేడా కన్పించలేదు సూర్యానికి.

'ఔను, మతం వేరయినా వ్రతం ఒక్కటే' అనుకున్నాడు.

ఆయన తన ప్రార్థన ముగించే సమయానికి సూర్యం తూర్పు ముఖంగా నిలబడి తన భగవధ్యానం పూర్తి చేశాడు. గాజు గ్లాసులో వేడిపాలు, బ్రెడ్ సూర్యం ముందుంచాడు.



## టైమ్‌పాస్

కరీనా కపూర్ వివాహితుడైన హృతిక్ రోషన్‌ని వల్లో వేసుకున్నా ప్రయోజనం లేకపోయింది. సుజానేఖాన్‌ను వదిలి తనతో సెటిలయ్యే ఆలోచనలో హృతిక్ లేడని తెలుసుకున్న కరీనా కొత్త ప్రేమికుడి కోసం వేట మొదలుపెట్టింది. (కరీనాకు ఇలాంటి పరిస్థితి రావడం దురదృష్టం అని ఆమె అభిమానులు వాపోతున్నారు.)

వేడిపాలు, బ్రెడ్‌తో కడుపులో పడగానే ఏదో శక్తి వచ్చినట్టయింది సూర్యానికి.

"మా రంజాన్‌లో ఉపవాసాల మాదిరిగా మీకూ నమ్మకాలు వుంటాయా?" అన్నాడాయన సూర్యం తాగిన పాలగ్లాసు అందుకుని కడుగుతూ, సూర్యాన్ని కడగనీయకుండా.

"ఔను, మీ రంజాన్ ఒక్క పొద్దుల, మా చంద్రాయణ వ్రతానికో ఏకాదశ, శనివారాల ఏకభుక్త సాంప్రదాయంతోనో పోలిక వుంది" అన్నాడు సూర్యం ఆలోచిస్తూ.


ఆ మాటలకు ఆ ముసలాయన నవ్వుతూ "ఔను బేటా నీ దేవుడు.... నాకూ దేవుడే" అన్నాడు.

"అబ్బ ఎంత చల్లనిమాట!" అనుకున్నాడు ఆ మాటలనే తిరిగి మననం చేసుకుంటూ సూర్యం.

ముసలాయన తను కప్పుకున్న బొంతను తీసి సూర్యానికి ప్రక్క ఏర్పాటు చేసి, తను మాత్రం ఆ నేల మీదే నడుం వాల్చాడు.

చాలా సేపటివరకు సూర్యానికి నిద్రపట్టలేదు. ఏదో ఆలోచిస్తూ అలాగే కళ్ళు మూసుకున్నాడు.

బైట అంతా నిశ్శబ్దం. ఎక్కడో కుక్క మొరుగుతోంది. ఎవరో బైరాగి తత్వాలు పాడుతూ మధ్య మధ్య దగ్గుతున్నాడు. పోలీస్ వారి పెట్రోలింగ్ జీప్‌లోంచి విజిల్ శబ్దం వస్తోంది మెల్లగా ఇంతలో ఏదో గురకలా, వణుకుతున్నట్టుగా ఎవరో కళ్ళు తెరిచాడు సూర్యం. ముసలాయన మూలుగుతున్నాడు 'అయ్యో.... చలికి కాబోలు అనుకున్నాడు. తను కప్పుకునే బొంతను ప్రక్కగా ఇచ్చేసి, మునగదీసుకుని పడుకున్న



ముసలాయనను చూసి జాలేసింది సూర్యానికి. తన సంచీని తలగడగా పెట్టుకున్నాడు. దానిలోంచి శాలువా తీశాడు. ఆ కాషాయరంగు శాలువా, కాశీ నుంచి తన తండ్రీ తీసుకొచ్చాడు. దాన్ని ఆ ముసలాయినకు కప్పాడు. ఆ తర్వాత కొంచం సేపటికి సూర్యం నిద్రపోయాడు.

* * *

తెల్లవారింది వెలుగు రేఖలు ఆ గుడిసె లోపలికి ప్రవేశించడంతో మెలకువ వచ్చింది సూర్యానికి. బరువుగా వుంది శరీరం. తలదిమ్ముగా అనిపించింది, నేల మీద పడుకోవడంతో, ఇంకా ముసలాయన లేవలేదు. ఆయనను లేపాలనిపించలేదు సూర్యానికి. ఆయనకు తను కప్పిన శాలువా కూడా తీసుకోవాలనిపించలేదు. ఆ శాలువా మీది దేవుడి బొమ్మ చూస్తూ రాత్రి ముసలాయన తనతో అన్నమాటలు గుర్తుకు తెచ్చుకుంటూ 'మరో రోజు నిన్ను కలుస్తానులే పెద్దాయనా' అనుకొని బైటకు నడిచాడు సూర్యం.

సూర్యం ఆ ఉదయం పూట తిరిగి తన పత్రికాఫీసుకొచ్చి చెయ్యాల్సిన డెస్క్ పని ముగించాడు. మళ్ళీ నగరంలో గొడవలు - కత్తిపోట్లు - రక్తపాతాలు. ఆఫీసులోనే నిద్ర, భోజనం, బైటకు, కనీసం తన రూముకు వెళ్ళేందుకు అవకాశం దొరకలేదు.

మూడు రోజుల తర్వాత మళ్ళీ ప్రశాంత వాతావరణం, అందుకే తనకు పత్రిక వారిచ్చిన పని పూర్తి చేద్దామని బయలుదేరాడు. నడుస్తున్నాడు. 'ఇలా నడవడం బావుంది. ఆలోచించుకోవచ్చు, ఆశగా భవిష్యత్తు గురించి ఊహించుకోవచ్చు"

## మాజీ ప్రియులతో స్నేహం

సినిమాలతో కంటే ప్రియులతో రాసలీలలు సాగించడంలో పాపులర్ అయిన హీరోయిన్ సుస్మిత తన జీవితంలోకి ప్రవేశించిన సల్మాన్, విక్రమ్‌భట్, సంజయ్‌దత్, సంజయ్‌కపూర్‌లతో ప్రేమలోపడి బాలీవుడ్‌లో అందరినోట్లో పడినా సుస్మిత మాజీ ప్రియులతో ఇప్పటికీ స్నేహం కొనసాగిస్తూనే ఉన్నానని చెబుతోంది. (పనిలో పని రొమేన్స్ కూడా!)

అనుకుంటూ బస్‌స్టాండు దాటాడు. ఎడిటర్ గారు చెప్పిన పోలీస్ స్టేషను దగ్గర ఆగాడు. ధైర్యం చాలలేదు. తను వెళ్ళి వారిని శవం గురించి అడిగితే చెబుతారా?! లేక వెర్రివాడిగా జమకట్టి గేలిచేస్తారా? అసలు ఎట్లా అడగాలి. భయం భయంగానే లోపలకు నడిచాడు ఇదివరకు పేపర్లో చదివిన లాకప్ మరణాలు వరసగా గుర్తుకొచ్చాయి. నోట్లోంచి మాటలు రావడం లేదు. ఎదురుగా కానిస్టేబులు సిగరెట్ తాగుతూ కుర్చీలో కూర్చుని పేపరు చదువుతున్నాడు. ఏమిటీ?! అంటూ కళ్ళతో ప్రశ్నించాడు. "శవం!" అన్నాడు సూర్యం అసంకల్పితంగా కానిస్టేబుల్ ఆ మాటలకు నవ్వుతూ "ఏమిటి బాబూ పోలీస్ స్టేషనుకొచ్చి శవం అని కలవరిస్తున్నావ్!" అన్నాడు.

సూర్యం వెంటనే "అదికాదండీ మీరు నన్ను అపార్థం చేసుకుంటున్నారు. నేను పత్రికా విలేఖరిని, దిక్కులేని శవం గురించి న్యూస్ స్టోరీ రాద్దామని బయలుదేరాను..... మరేమో....." అన్నాడు సూర్యం.


"బాబూ శవాలు దొరకడానికి ఇదేమన్నా మార్చురీయా..... చక్కగా ప్రభుత్వ ఆస్పత్రికు వెళ్ళు నిన్న రాత్రే శవం దొరికింది. ఇన్స్‌పెక్టర్ అక్కడే వున్నాడు" అన్నాడు.

సూర్యం 'అమ్మయ్య' అని ఊపిరి పీల్చుకుని పోలీస్ స్టేషనులోంచి బయటపడి వెంటనే ఆటో ఎక్కాడు.

పది నిమిషాల్లో అక్కడకు చేరుకున్నాడు. ఆస్పత్రి గేటు ముందు నర్స్ కనిపిస్తే అడిగాడు "మార్చురీ ఎక్కడా?" అని.

## వెరీబ్యాడ్ టేస్ట్

అక్షయ్‌కుమార్‌లాంటి సెక్సీ వ్యక్తి కంటే ఎప్పుడూ నవ్విస్తూ, నమ్మకంగా ఉండే ప్రేమికుడు కావాలంటోంది శిల్పాశెట్టి. అలాంటి లక్షణాలు కలిగిన ఒకే ఒక వ్యక్తి బాలీవుడ్‌లో ఉన్నాడు. అతను కామెడియన్ మాత్రమేకాక, బాగా డబ్బున్న వ్యక్తి కూడా. అయితే అతనికి ఇదివరకే వివాహం అయిందిట. ఇంతకీ ఆ వ్యక్తి ఎవరో తెలుసా? జానీ లీవర్. శిల్పాశెట్టిలాంటి హీరోయిన్స్‌ని చూస్తే ఎయిడ్స్‌కి భయపడినంతగా భయపడతాడుట జానీ లీవర్.



నర్స్ అతన్ని విచిత్రంగా చూసి చూపుడు వేలుతో ఇంకా ముందు అన్నట్లు సౌంజ్ఞ చేసింది. రెండు వార్డులు దాటాడు. మార్చురీ గది కనిపించేసరికి తలుపు దగ్గర నించున్న ఇన్స్‌పెక్టరుగారికి నమస్కారం చేసి తన ఐడెంటెటీ కార్డు చూపించాడు.

"వెళ్ళండి, డాక్టరుగారికోసం చూస్తున్నాం. ఫొటో తీసుకొని వెంటనే వచ్చెయ్యండి. గుర్తు తెలీని వ్యక్తి శవం మతకల్లోలాలకేసు. రెండు రోజుల క్రితం పొడిచేశారు. వంతెన క్రింద దొరికింది. ఆచూకీ కోసం వెంటనే మీ పత్రికలో ప్రకటించండి...." అన్నాడు.

ఆ మాటలకు సూర్యం ఉత్సాహంగా కదిలాడు మార్చురీ గదిలోపలకు గబగబా నడిచాడు. ముక్కు పుటాలను బద్దలు చేసే వాసన. కర్చీఫ్‌తో ముక్కు మూసుకొని చీఫ్ రిపోర్టరు గారిచ్చిన కెమెరా సంచీలోంచి బైటకు తీసాడు.

ఎదురుగా శవం. అంతు చిక్కని రూపు శరీరంలోని అన్ని అవయవాలు కలిసిపోయి మాంసం ముద్దలా వుంది. వేగంగా ఫొటోలు తీసి క్షణంలో తనొచ్చిన పని పూర్తి చేశాడు. అతడి మనసులో ఆనందతరంగం నాట్యం చేస్తోంది. అంతవరకూ ఊహల్లో నిర్మించుకున్న ఆశల సౌధం శాశ్వతంగా నిలబడుతుందనే నమ్మకం కలిగింది. తనకు ఉద్యోగం పర్మినెంటవుతుంది. దాంతో పాటూ పారితోషికం.... చాలు..... అంతే చాలు.

అలా తనకో బ్రతుకు తెరువు చూపబోయే ఆ నిర్జీవ దేహానికి కృతజ్ఞతా పూర్వకంగా నమస్కరించి వెనుతిరగబోయేంతలో ఆ శవం మీద కప్పిన శాలువా చూసి ఆగిపోయాడు.


'అయ్యో..... అది నా కాశీ శాలువా. మొన్న నాకు ఆతిధ్యం ఇచ్చి ప్రాణం కాపాడిన ముసలాయనదా ఈ శవం! తను ప్రాణదాతను గుర్తుపట్టలేక పోయాడు..... సూర్యం కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

బాధపడుతున్న సూర్యాన్ని ఆశ్చర్యంగా చూశాడు ఇన్‌స్పెక్టరు. "చనిపోయిన ఈ ముసలాయన మీకేమవుతారు" అన్నాడు వెంటనే.

సూర్యం ఆ మాటలకు ముఖం రుద్దుకున్నాడు. కళ్ళు తుడుచుకుంటూ చెప్పాడు. "ఇది దిక్కులేని శవం కాదు, ఈ ముసలాయనకు 'నేనున్నాను. ఈయన నా ఆత్మబంధువు....." అలా అంటూ ఆకాశంవంక చూశాడు సూర్యం.

ఆకాశంలో బారులుగా సాగుతున్న పక్షులు గుంపులు గుంపులుగా. 'ఈ ఆకాశం ఎంత విశాలం' అనుకున్నాడు. అలా అనుకుంటూ ఆ ముసలాయన తన మదిలో నాటిన మాటలు నీ దేవుడు..... నాకూ దేవుడే!..... గుర్తుకు తెచ్చుకుని మూగగా రోదిస్తున్నాడు సూర్యం!

❀



## అవకాశాల వేటలో ప్రీతి

అందితే జుట్టు అందకపోతే కాళ్ళు అనే సామెత ప్రీతీ జింగానియా విషయంలో అక్షరాలా నిజమైంది. 'మొహొబ్బతే' చిత్రంలో ఆదర్శ గృహిణిగా నటించిన ఈ భామ తాను ఎక్స్‌పోజింగ్ చెయ్యనని స్టేట్‌మెంట్స్ ఇచ్చేసింది. దీనితో గత రెండుసంవత్సరాలుగా ప్రీతీ వద్దకు నిర్మాతలు రావడం మానేసారు. కొత్తగా ప్రీతీ నటించిన చిత్రం 'ఆవారా పాగల్ దీవానా' రిపోర్ట్స్ అంతంత మాత్రంగా ఉండటంతో ఇప్పుడు అరకొర దుస్తులతో నిర్మాతల దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. (చేతులుకాలాక ఆకులుపట్టు కోవడమంటే ఇదే!)